ద్వారపూడిలో పశువైద్యశిబిరం

విజయనగరం, ,నవంబర్ 22 (ప్రభన్యూస్): విజయనగరం రాజా సాహెబ్ డా. పి వి జి రాజు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు, ఎం వి జి ఆర్ ఎన్ ఎస్ఎస్ యూనిట్ ద్వారా ద్వారపూడి లో ప్రత్యేక వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ భార్గవ్ ప్రభుత్వ పశు వైద్యశాల వైద్యులు శిబిరాన్ని సందర్శించి గ్రామస్తుల తీసు కొచ్చినమూగజీవులను తనిఖీలు నిర్వహించారు. ఆవులలో పాల ఉత్పత్తిని పెంచడానికి, ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎం వి జి ఆర్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ మినరల్ మిక్సర్ ను పంపిణీ చేసింది. గ్రామంలోని వీధి కుక్క లకు వెటర్నరీ డాక్టర్ టీకాలు వేశారు తమ పశువులకు పరీక్షలు నిర్వహించడం, ఆవులకు మినరల్ మిక్సర్ పంపిణీ చేయడం పట్ల గ్రామస్తులు ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులను అభినందించారు. ఇందులో భాగంగా ఎం వి జి ఆర్ ఎఫ్ వై ఎఫ్ పి వాలంటరీలు గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాల విద్యార్థులకు పెయింటింగ్ తరగతులు, క్రీడా పోటీలు నిర్వహించారు. డీన్ విద్యార్థుల మోహన్ కుమార్ ఎస్ ఎస్ పి ఓ షణ్ముఖరావు, ఏ ఎస్ ఎన్ రాజు విద్యార్థులు వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలు ఆలోచించి ఓటువేయాలి

ఎంపీపీ చల్ల చలంనాయుడు

బొండపల్లి, నవంబర్ 22 (ప్రభన్యూస్): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని ఎంపీపీ చల్ల చలం నాయుడు కోరారు. బుదవారం గరుడబిల్లి గ్రామ సచివాలయ ఆవరణంలో ఎంపిడివో వైవి.రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ఆంధ్రాకు జగనే ఎందుకు కావలి అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా ఎంపీపీ చల్ల చలంనాయుడు మాట్లాడుతూ చేయుత, చేదోడు, ఆసరా, రైతు భరోసా వంటి పధకాల అమలు ద్వారా పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతలలో జగనన్న అక్కచేల్లెమ్మలకు డ్వాక్రా రుణ మాఫీ చేసారని గుర్తు చేసారు. గతంలో చంద్రబాబు నాయుడు పసుపు-కుంకుమ పేరిట అరకొర నగదు ఇచ్చి చేతులు దులుపుకొన్నారని విమర్శించారు. రైతు రుణ మాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు రైతులకు పచ్చ బాండ్లు పంపిణీ చేసి బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయలేదని ఎంపీపీ చల్ల చలం నాయుడు ఆరోపించారు. మండల వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు బొద్దల చిన్నం నాయుడు మాట్లాడుతూ నవరత్నాలు పేరిట హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి వైసిపి కాలనా కాలంలో ముప్పై మూడు రకాల పధకాలను అమలు చేసి పేదల సంక్షేమానికి కృషి చేసారని అన్నారు. గరుడబిల్లి గ్రామ పంచాయతీకి వివిధ సంక్షేమ పధకాలు క్రింద సుమారు పదహారు కోట్ల యాభై ఆరు లక్షల రూపాయలు వివిధ పధకాలు క్రింద లబ్దిదారుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందని స్పష్టం చేసారు. ప్రజలందరు ఆలోచించి ఈ రాష్ట్రానికి జగన్ ను ముఖమంత్రి చేయాలని చిన్ననాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. గొట్లా ం పిఎసియస్ అద్యక్షులు మహంతి రమణ మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని గ్రహించిన ముఖ్యంత్రి జగనన్న కార్పోరేట్ స్కూల్ కు పోటీగా ప్రభుత్వ పాట శాలల్లో ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. పేదలందరూ ప్రవేట్ పాట శాలల్లో చదివించే ఆర్థిక స్థోమత లేదని భావించిన జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి పధకాన్ని అమలు చేసి తల్లిలకు ఆర్థిక భరోసా కల్పించారని గుర్తు చేసారు. 'విద్యా దీవెన,విద్యా వసతి వంటి మహోన్నతమైన పధకాలు పెట్టి చదువు పట్ల ఆసక్తి ఉన్న యువతీ యువకులకు జగనన్న అండగా నిలిచారని మహంతి గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డీ సి.హెచ్.సుగుణాకర రావు, గరుడబిల్లి,ఓంపల్లి, వెండ్రాం, బి.రాజేరు, కనిమెరక పంచాయతీల సర్పంచ్ లు బొద్దల కృష్ణవేణి, లండ నారాయణమ్మ, కర్రోతు శ్రీనువాసరావు, ఈదుబిల్లి కృష్ణ శిరిపురపు ఆదినారా యణ, వ్యవసాయ శాఖ ఏవో. మల్లికార్జున రావు, హౌసింగ్ ఏఈ బివి.రామరాజు, విద్యుత్ శాఖ ఏఈ. శంకర రావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ తాళ్ళపూడి కృష్ణ జే.యస్ మండల కన్వీనర్ పల్లి రఘు, ఎంపిటిసి సభ్యులు తాళ్ళపూడి అప్పల నాయుడు, సీనియర్ వైసిపి పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ సుంకరి ఈశ్వర రావు, వైస్ సర్పంచ్ గౌరీ శంకర రావు, మీసాల తులసీ రావు, తాళ్ళపూడి అప్పల నాయుడు, కర్రి కృష్ణ తొత్తడి సత్తిబాబు, తాడ్డి ప్రకాశ రావు, రౌతు సూరిబాబు, సుంకరి శ్రీనువాస రావు,లెంక అప్పారావు, బోపారపు శ్రీనువాస రావు, గ్రామ కార్యదర్శి ఎర్రినాయుడు, విఆర్వో కె.దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్లకు జీపీఎస్ ఏర్పాటు

గరుగుబిల్లి,నవంబర్ 22 (ప్రభన్యూస్): ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యమును తరలించే ట్రాక్టర్లకు జిపిఎస్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మండల తహసిల్దార్ గేదెల వెంకటజనార్ధన్ అన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో బుధ వారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతు పండించిన వరి పంట ప్రతీ గింజ పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుక ు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మండలానికి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యంను రైస్ మిల్లు లకు తరలించేందుకు ప్రస్తుతం 62 ట్రాక్టర్లకు జిపిఎస్ను ఏర్పాటు చేయ డం జరిగిందని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రతీ ధాన్యము గింజను కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ప్ర భుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో దళారీ వ్యవస్థ మిల్లర్ల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నేరుగా పారదర్శకంగా రైతులు నష్టపోకుండా కొనుగోలు చేస్తుందన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ధాన్యం తర లించేందుకు రైతులు సొంత లేదా వేరే రవాణా వాహనాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే జిపిఎస్ పరికరాన్ని తప్పకుండా అమర్చుకోవాలని సూచించారు. లేని పక్షంలో రవాణా చార్జీలు ప్రభుత్వం చెల్లించదని వివరించారు.రైతు భరోసా కేంద్రం వద్ద నిర్ధారించిన ధాన్యం లోని తేమ సామర్థం, మిల్లర్లు తనిఖీ చేసిన ధాన్యం తేమ సాంద్రత శాతం రైతులకు ఇబ్బంది లేకుండా ఒకే విధంగా నమోదు చేయాలన్నారు. రైతులు గోనే సంచులు ఏర్పాటు చేసుకున్నట్లయితే వాటి చార్జీలను చెల్లించడం జరుగుతుందన్నారు. పక్క రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం కొనుగోలు జరగకుండా అడ్డుకట్ట వేయడానికి ఈ క్రాప్ లో నమోదు చేసుకున్నరైతుల వద్దనుండి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు లో రైతుల బయో మెట్రిక్ నమోదు తప్పనిసరిగా చేయాలన్నారు.

సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే

మండల పార్టీ అధ్యక్షులు జగ్గిబాబు

వేపాడ ,నవంబర్ 22 (ప్రభన్యూస్) : రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ దేనని మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ముల్లూరి జగ్గిబాబు అన్నారు. గ్రామానికి 15 కోట్లకు పైగా సంక్షేమ పథకాలను అందించారన్నారు. మండలంలోని వావిల పాడు గ్రామంలోని సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి రహితంగా పథకాలు అమలు చేసి ఇంటి వద్దకే అందించడం లేదా ఖాతాలలో జమచేయడం, అభివృద్ధి పథకాలను కూడా సమాంతరంగా అమలు చేయడం సీఎం జగన్ కే చేతనయిందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ఓట్లేసి మళ్ళీ జగన్ ఆశీర్వదించి పెద్ద మెజారిటీతో గెలిపించి జగన్ ఋణం తీర్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు తదితరులు మాట్లాడుతూ వైసీపీ ప్ర భుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలన, మళ్ళీ జగన్ నే ఎందుకు గెలిపించాలి, రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరం అనే అంశాలపై ప్రజలకు వివరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి, ఇంటింటికి తిరిగి పథకాలపై ప్రచారం నిర్వహించారు. భోజనాల అనంతరం గ్రామంలో పల్లె నిద్ర చేపట్టారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు, గ్రామ సర్పంచ్ బీల రాజేశ్వరి,కోపరేటివ్ అధ్యక్షులు వేచలపు రామమూర్తి నాయుడు,కోపరేటివ్ మాజీ అధ్యక్షులు గండి శ్రీరామ్మూర్తి, వైసిపి నాయకులు గోగాడ జగన్నాథం నాయుడు, సచివాలయం బాదిరెడ్డి శంకరరావు, పంచాయతీ కార్యదర్శి కన్నం నాయుడు,వీఆర్వో ప్రసాద్, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఉపాధ్యాయులు ప్రణాళికలు తయారుచేయాలి

ప్రధానోపాధ్యాయుల సమావేశంలో డీఈవో ప్రేమ్‌కుమార్

గుమ్మలక్ష్మీపురం నవంబర్ 22(ప్రభ న్యూస్) : పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి కల్పనకు ఉపాధ్యాయులు ప్రణాళికలు తయారు చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్ సూచించారు. బుధవారం ఆయన గుమ్మలక్ష్మీపురం ఎమ్మార్సీ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఇఒ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వ సతులు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పాఠశాలల్లో ప్రధానమైన సమస్యలను ముందుగా గుర్తించి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఇచ్చిన ప్రణాళిక నివేదికను ప్రభుత్వానికి పంపించి తద్వారా మంజూరైన పనులు చేపడతామని తెలిపారు. అలాగే విద్యార్థులకు అవసరమైన ముందస్తు ప్రణాళికలను కూడా రూపొందించాలని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కొన్ని పాఠశాలలకు మంజూరు చేసిన నాడు నేడు నిధులతో ఆయా పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయా నకూలంగా వెళ్లి ఫేషియల్ యాప్ ను వేసుకోవాలని, లేని పక్షంలో చర్యలు ఉంటాయని అన్నారు. విద్యార్థుల వర్క్ బుక్కులను ఎప్పటికప్పుడు కరెక్షన్ చేసి పాఠ్యాశాలను పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ఎంఈఓ 2 బడే జనార్దన్ నాయుడు, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకుడు దేవానంద్, ఉపాధ్యాయ సంఘం నాయకులు సంజీవి, బంటు సింహాచలం, తదితరులు ఉన్నారు.

బీసీ కులగణన సర్వే పక్కాగా జరగాలి

బొండపల్లి ,నవంబర్ 22 (ప్రభన్యూస్): కేంద్ర రాష్ట్ర ప్ర భుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బిసి కులగణన పక్కగా జరగాలని ఎంపీపీ చల్ల చలంనాయుడు బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిడివో వైవి.రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన బిసి కులగణన సర్వే పై అవగాహన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ చల్ల మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది భాద్యతతో మెలగి ప్రజాప్రతినిధుల సహకారం తో సర్వేను ఖచ్చితత్వంతో చేయాలని స్పష్టం చేసారు. ఈ బిసి కులగణన సర్వేలో బొండపల్లి మండలాన్ని అగ్ర మండలంగా ఉంచాలని కోరారు. తహశీల్దార్ ప్రసాద రావు మాట్లాడుతూ బిసి కులగణన పై ఉన్న అపోహలను తొలగించవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పథకాల అర్హతకు గాని,ఉన్న పథకాలను తొలగించడానికి గాని ఈ కులగణన వర్తించదనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయాలని సర్వే సిబ్బందికి సూచించారు. కాగా ఈ బిసి కులగణన సమావేశంలో టివోటి గా గజపతినగరం ఎంపిడివో కొవ్వాడ కిశోర్ కుమార్ వ్యవహరించారు. ఈ సమావేశం లో ఏవో డి.వెంకట రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శిలు ,విఆర్వోలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోల జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెలిపిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహ వివిధ డిమాండు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు. రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 07.12.2023న మ॥ 12.00 గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహ అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
ఇండోర్	101042516643	బాలబొమ్మల కొండమ్మ	కేరాఫ్ బాలబొమ్మల రవికుమార్	4 53 కొత్తవలస గ్రామం, కొత్తవలస, విజయనగరం రామాలయం దగ్గర ఆం.ప్ర 535183	26-06-2023	77004.85

వేలం తేది : 07.12.2023న మ॥ 12.00 గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

గమనిక: 21.11.23 తేదీన జంతకుముందు ప్రచురించబడి 28.11.23 వేలం షెడ్యూలుగా కలిగేనది చెల్లనేరదు
అది 07.12.23 నకు ఈ షెడ్యూలు చేయబడినది. అసౌకర్యానికి చింతిస్తున్నాము.